


వ.నెం.	అభ్యర్థి పేరు	ఫోటో	గుర్తు	
1	అందెల శ్రీరాములు యాదవ్			
2				
3				
4				
5				
6				
7				
8				
9				
10				

క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్లకు అధికారులు


కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సిబ్బంది

కందుకూరు: అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ అధికారులు, సిబ్బంది బుధవారం సాయంత్రం వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చేరుకున్నారు. మొత్తం మండలంలోని 61 బూత్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న సిబ్బంది తమకు కేటాయించిన బూత్‌లలో ఏర్పాట్లు చేసుకున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ఓటర్లను పోలింగ్ బూత్‌లలోకి అనుమతించనున్నారు.

పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన


కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్లు శిల్పాగుప్తా, జనార్దన్, అజిత్ సింగ్

చేవెళ్ల: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా చేవెళ్లలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని బుధవారం ఎన్నికల అబ్జర్వర్లు శిల్పాగుప్తా, జనార్దన్, అజిత్ సింగ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చేవెళ్ల అసెంబ్లీలోని పోలింగ్‌బూత్‌ల వారీగా ఉద్యోగులకు ఎన్నికల సామగ్రి అందుతున్నాయా? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని చెప్పారు. మొత్తం ఎన్నికల నిర్వహణ వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాంను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు


సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ రాజశేఖర్

మాడ్గుల: ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే తమ లక్ష్యమని సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు. ఇప్పటికే మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలో పలువురు రౌడీషీటర్లను బైండోవర్ చేశామని, ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ మద్యం, నగదు తరలింపును నిలువరించామని తెలిపారు. శాంతియుత ఎన్నికలకు అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎల్‌బీనగర్ పోలీసులు అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 133 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మన్సూరాబాద్ డివిజన్ వినాయకనగర్‌లో నివాసం ఉండే కర్రె సుధాకర్ బుధవారం అక్రమంగా తన ఇంట్లో మద్యం నిల్వ ఉంచి అధిక ధరకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి నివాసంపై దాడి చేసి అమెరికన్ ప్రైడ్ విస్కీ 120 సీసాలు, కింగ్ ఫిషర్ అల్ట్రా బీరులు 12 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళ మృతి

కడ్తాల్: ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన బుధవారం మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో చోటు చేసుకుంది. సీఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెద్దావేములోని బావితండా గ్రామ పంచాయతీకి చెందిన రమావత్ రాజునాయక్, భార్య సునీత (28)తో కలిసి బుధవారం ఉదయం వరి ధాన్యం నూరించేడి కోసం కడ్తాల్‌లోని సప్తగిరి రైస్ మిల్లుకు వెళ్లారు. మిల్లు ఆవరణలో డ్రైవర్ అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తూ సునీతను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి కూతురు అంజలి, కుమారుడు రాంచరణ్ ఉన్నారు. రాజునాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

తుది అంకానికి సర్వం సిద్ధం


సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయిస్తున్న అధికారులు


పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

- మహేశ్వరం బరిలో 27 మంది అభ్యర్థులు
- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 542 పోలింగ్ బూత్‌లు, 5,46,577 మంది ఓటర్లు
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు పోలింగ్ కేంద్రాలను బుధవారం సిద్ధం చేశారు. సాయంత్రం 5 గంటల వరకే నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్దకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పాటు సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరేసరికి రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు సైతం వసతులు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులు, రోగులు, నడవడానికి వీలులేని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల లోపల ఓటర్లు తమ ఓటును ఎవరికీ కనిపించకుండా వేసేందుకు ప్రత్యేక క్యాబిన్లు సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని 542 పోలింగ్ బూత్‌లలో మొత్తం ఓటర్లు 5,46,577 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. నిర్వహణ కోసం సుమారు 3200 మంది సిబ్బంది పాల్గొననున్నారు. నియోజకవర్గంలో ఒక ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 4, మున్సిపల్ కమిషనర్లు 4, పిఓలు 542, ఏపీఓలు 542, ఓపీఓలు 1084, వెబ్ కాస్టింగ్ 542, మైక్రో అబ్జర్వర్స్ 29 మంది విధుల్లో పాల్గొననున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి సుమారు 8 మంది సిబ్బంది పంపిస్తున్నామని ఆర్ఓ సూరజ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికలలో భాగంగా నియోజకవర్గ కేంద్రం నుంచి మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, సరూర్‌నగర్ మండలాలకు చెందిన పోలింగ్ కేంద్రాల వారిగా ఎన్నికల సామగ్రి, పత్రాలు, బ్యాలెట్ బాక్సులను బస్సులలో తరలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

మా ఓట్లకు ఎంతిస్తారు!

- చివరి అస్త్రంగా నగదు పంపిణీ
- గెలుపే లక్ష్యంగా నేతల పాట్లు

కందుకూరు: నెల రోజుల పాటు సాగిన ఓట్ల జాతరకు ముగింపు సమయం ఆసన్నమైంది. హామీలు, ఆరోపణలు, విమర్శలే ప్రధాన అస్త్రాలుగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని హోరెత్తించారు. పోలింగ్‌కు ఒక్క రోజు మాత్రమే సమయం ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను చివరి నిమిషంలో ప్రసన్నం చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. తమ అనుచరులను పంపించి నగదు పంపిణీకి తెర లేపారు. ప్రజలు సైతం ఏ పార్టీ వారు ఎంత ఇస్తారో అని తలుపులు తెరిచి ఉంటున్నారు. తమకు ఓట్లు వేస్తారనే నమ్మకం ఉన్న ఓటర్లకు మాత్రమే ఓ పార్టీ అభ్యర్థి పంపిణీ చేయిస్తుండగా, మరో పార్టీ అంత కంటే ఎక్కువ మందికి ఇస్తున్నట్లు సమాచారం . మూడో ప్రధాన పార్టీ బుధవారం సాయంత్రం వరకు నగదు పంపిణీ ప్రారంభించలేదు. ప్రధాన పార్టీల పంపిణీ ముగిసిన తర్వాత వారు ఎంత మేర ఇచ్చారో చూసుకుని, రాత్రి వేళ పంపిణీ చేయడానికి నిరీక్షిస్తుంది. కాగా ఒక్కో పార్టీ దాదాపుగా రూ.వెయ్యి మేర నగదు పంపిణీ చేసినట్లు సమాచారం. కాగా సందడిలో సడేమియాగా గ్రామాల్లో కొందరు నాయకులు ఓటర్లకు పంచే నగదులో కొంత మిగిలిచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో గ్రామంలో కొందరికీ రూ.వెయ్యి మరికొందరికీ రూ.500 వరకు పంపిణీ చేస్తున్నారు. దీంతో పక్క వారి కంటె తక్కువ వచ్చిన వారు గొడవకు దిగుతున్నారు. మమ్మల్ని చిన్న చూపు చూస్తున్నారంటూ పంపిణీ చేసిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్కువ వచ్చిన కొందరు ఓటర్లు. దీంతో విషయం తెలుసుకున్న అసలు అభ్యర్థులు తలలు పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అందరి వద్ద డబ్బు తీసుకునే ఓటర్లలో కొంత మంది చివరికి ఎవరికి మద్దతు తెలుపుతారో తేలాలంటే నవంబరు 3వ తేదీ వరకు వేచి ఉండాల్సిందే.

ఓటుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

షాద్‌నగర్: ఎన్నికల మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానున్నాయి. అధికారులు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లకు పోలింగ్ చిట్టీలను ఇప్పటికే పంపిణీ చేశారు. అయితే ఓటు జాబితాలో పేరు ఉన్నా చాలా మందికి పోలింగ్ స్లిప్పులు రాలేదు. ఓటు వేయాలంటే ఫోటో గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలి. ఇందుకు గాను ఎన్నికల సంఘం మార్గదర్శకాలను జారీ చేసింది. 13 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి ఉండాలని అధికారులు చెబుతున్నారు.

ఓటు వేసేందుకు వీటిల్లో ఒకటి తప్పనిసరి

1.ఓటరు గుర్తింపు కార్డు	9.బ్యాంక్ పాస్‌బుక్ (ఫోటోతో ఉండాలి)
2.ఫోటో ఓటరు స్లిప్	10.పోస్టాఫీసు పాస్‌బుక్
3.ఆధార్‌కార్డు	11.స్మార్టుకార్డు
4.డ్రైవింగ్ లైసెన్సు	12.పెన్షన్ పత్రం
5.రేషన్‌కార్డు	13.ఎంఎన్‌ఆర్‌ఈజీఏ జాబ్‌కార్డు
6.పాన్‌కార్డు	
7.పాస్‌పోర్టు	
8.సర్వీసు గుర్తింపు కార్డు	

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ


మహాపడి పూజ నిర్వహిస్తున్న స్వాములు

కందుకూరు: మండలంలోని కొత్తూర్‌కు చెందిన గురుస్వామి మీగడి చెన్నకేశ్వర్ ముదిరాజ్ 18వ మెట్టు అయ్యప్పస్వామి మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో అయ్యప్పదాసన్ పి.కేశవ్ గురుస్వామి, ఎ.కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో పడి పూజను జరిపించారు. అంతకు ముందు స్వామికి అభిషేకం, పూజ, 18వ సారి మాలాధారణ చేసిన చెన్నకేశ్వర్‌ముదిరాజ్‌ను ప్రత్యేకంగా సన్మానించి స్వామి వారి ఆశీస్సులు అందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్లార్, ఏనుగు జంగారెడ్డి తదితరులు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఐదంచెల భద్రత

రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్
ఎన్నికల విధుల్లో 9 వేల మంది పోలీసులు పటిష్ట బందోబస్తు

నాగోలు: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేశామని రాచకొండ పోలీస్ తెలిపారు. బుధవారం ఆయన సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఎన్నికల అధికారులకు, పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ చౌహాన్ మాట్లాడుతూ... మంగళవారం సాయంత్రం 5 నుంచి గురువారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల చుట్టు పక్కల 144 సెక్షన్ విధించామన్నారు. ప్రజలు అవసరం లేకుండా వీధుల్లో గుమిగూడటంపై నిషేధం విధించామని, అవసరమైన చోట చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు. అక్రమ నగదు తరలింపును అడ్డుకోవడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు తీసుకెళ్లే వాహనాలకు కేంద్ర బాలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతలను సీపీ పరిశీలించారు. 25 కంపెనీల బలగాలతోపాటు, ఇతర పోలీసులు సుమారు 9వేల మంది పోలీసులతో రాచకొండ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రాచకొండ పరిధిలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా డయల్ 100, రాచకొండ కంట్రోల్ రూమ్ 8712662100లో ఫిర్యాదు చేయాలన్నారు. పోలింగ్ కోసం ఐదంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు తీసుకెళ్లే రూట్ బస్సులకు జియో ట్యాగింగ్ చేశామని సీపీ తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ జానకిరెడ్డి, జీహెచ్‌ఎంసీ జేసీ పంకజ తదితరులు పాల్గొన్నారు.

వలస ఓట్లకు.. వరుస కలుపు

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గంలో సొంత గ్రామాల్లో ఓటు ఉండి పట్టణాల్లో ని వాసం ఉంటున్న వలస ఓటర్లపై అన్ని పార్టీల నాయకులు దృష్టి సారించారు. ఎప్పుడు లేనిది ఫోనులో మాట్లాడుతూ వరుసలు కలిపి బాగున్నారా, ఏమి చేస్తున్నారు, పిల్లలు బాగున్నారా.. అంటూ ఆప్యాయంగా పలకరిస్తున్నా రు. కుశల ప్రశ్నలు వేశాకా మీ ఓట్లు అయిదు ఉన్నాయి. అందరు ఓటు వేయడానికి కచ్చితంగా రావాలంటూ కోరుతున్నారు. మన పార్టీకే ఓటు వేయాలి. మన ఎమ్మెల్యే తప్పకుండా గెలుస్తున్నారు. మీకు ఇళ్లు కావాలన్నా, పింఛన్ కావాలన్నా ఇపించే బాధ్యతా నాదే అంటూ హామీలు ఇస్తున్నారు. ఇక రావడానికి ఖర్చులు పంపిస్తాను ఫోన్‌పే, గూగుల్ పే నంబర్ పెట్టమని సూచిస్తున్నారు. ఈ తంతూ అన్ని గ్రామాల్లోనూ సాగుతోంది.

విద్యార్థులు ప్రయోగాల వైపు దృష్టి మళ్లించాలి

కేఎల్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రామకృష్ణా

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు పరిజ్ఞానంతో పాటు ఆలోచన విధానాన్ని బట్టి కొత్త ప్రయోగాల వైపునకు దృష్టి మళ్లించాలని కేఎల్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రామకృష్ణా పేర్కొన్నారు. మండలంలోని అజీజ్‌నగర్ సమీపంలోని కేఎల్ యూనివర్సిటీ కళాశాలలో 800 మంది విద్యార్థులు 'ప్రాజెక్టు ప్రదర్శన ఎగ్జిబిషన్‌ను ఎక్స్‌పో' అనే పేరుతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల క్యాంపస్‌లో ఈపీఐసీఎస్ ప్రాజెక్టు ఎక్స్‌పో ఐడియా థాన్ విద్యార్థులకు ఎంతో ఆకట్టుకున్నాయి. కొన్ని రోజులుగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజాసేవలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్, ఉచిత వైద్య సేవలు, పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని ఈ ప్రదర్శనలో వివిధ ప్రాజెక్టుల ద్వారా ఏర్పాటు చేశారు. సమాజంలో విలీనం అయ్యే విధంగా ప్రాజెక్టులను రూపొందించారన్నారు. ఆటోమెటేడ్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్స్ తోటి విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా ఉన్నాయని సూచించారు. కన్వీనర్ డాక్టర్ సైది రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలకు తరలిన జనం

కిక్కిరిసిన బస్సులు, ప్రైవేటు వాహనాలు

మొయినాబాద్: అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రజలు తమ సొంత ఊళ్లకు తరలారు. బతుకుదెరువుకోసం నగరంతో పాటు ఇతర జిల్లాలకు వెళ్లిన జనం తమ సొంత ప్రాంతాలకు చేరుకొని ఓటు వేయనున్నారు. హైదరాబాద్‌తోపాటు బండ్లగూడ, మొయినాబాద్ నుంచి వికారాబాద్ జిల్లా పరిగి, తాండూరు, కొడంగల్, నారాయణపేట జిల్లాకు చెందిన చాలా మంది బుధవారం సాయంత్రమే సొంత ప్రాంతాలకు వెళ్లారు. గురువారం ఓటు వేసేందుకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో తరలివెళ్లారు. కొడంగల్, పరిగి ప్రాంతాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుంది. బస్సుల్లో కిక్కిరిసి ఉండటంతో బస్సుటాప్‌పైన సైతం ఎక్కి సొంతూళ్లకు వెళ్తున్నారు.


హైదరాబాద్ నుంచి నారాయణపేటకు బస్సు టాప్‌పై కూర్చుని వెళ్తున్న జనం

పీచర వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే నివాళి

చైతన్యపురి: అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉద్యమకారుడు, ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన పీచర వెంకటేశ్వరరావు మృతదేహానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులు అల్వాల్‌కు తరలించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కోతి నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి, స్థానిక నాయకులు భవాని ప్రవీణ్‌కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, గండి సన్నీయాదవ్, నాగరాజు, విక్కీగౌడ్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విజయం కోసం ప్రత్యేక పూజలు


మేడిగడ్డతండాలో పూజలు చేస్తున్న అనిత తదితరులు


పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఆ పార్టీ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలోని హనుమాన్ ఆలయంలో మాజీ సర్పంచ్ కరుణశ్రీ, కేశవులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. అలాగే మండల పరిధిలోని మేడిగడ్డతండాలోని హనుమాన్ ఆలయంలో ఎంపీపీ అనిత పూజలు చేశారు. కసిరెడ్డి గెలవాలని 101 కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేశ్, రవీందర్‌నాయక్, సూర్య, కృష్ణ, హరిలాల్, విజయ్‌రాథోడ్, భాస్కర్, సురేశ్, పాండు, చంద్రు తదితరులు పాల్గొన్నారు. ఆమనగల్లులోని జలాలుద్దీన్ దర్గా వద్ద మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు, ఫాతేహా, దువాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్‌ఖాదర్, ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ రహీం, మహబూబ్ అలీ, ఫరీద్, బాబా, రఫి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మైసిగండి ఆలయంలో ..

కడ్తాల్: కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాలని బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో, తండాల్లో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా నియోజకవర్గంలో పార్టీలకతీతంగా కసిరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. మైసిగండి ఆలయంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు చందోజీ, బలరాంనాయక్ ప్రత్యేక పూజలు జరిపారు.


కారు గుర్తుకే
మన ఓటు
నమస్కారం!
మన మహేశ్వరం నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మీ సహకారం మరువలేనిది. గత ఎన్నికల్లో నాపై సంపూర్ణ విశ్వాసం తో నియోజకవర్గ బాధ్యతలను నాకు అప్పగించారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిత్యం కాపాడుకుంటూ.. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఆ ప్రగతి ఫలాలు ఇప్పుడు మీ కళ్లెదుటే ఉన్నాయి.. మహేశ్వరం నియోజకవర్గ ప్రతినిధిగా ఇక్కడి ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేశాను.
ఈ అభివృద్ధి ఇలాగే నిరాటంకంగా కొనసాగాలంటే మీ ఆశీర్వాదం నాకు మరోసారి కావాలి. రానున్న ఐదేళ్లు మనందరం కలిసి మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళదాం.
మీ..
పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి
BRS పార్టీ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గం
అభివృద్ధి కొనసాగాలంటే...
మళ్ళీ సబితమ్మే రావాలి...
పోలింగ్ తేదీ
30-11-2023
సమయం | ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు
3
పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి
PATLOLLA SABITHA INDRA REDDY
پٹلولا سبیتا اندرا ریڈی
భారత రాష్ట్ర సమితి


K.L.R. గెలుపు
'మహేశ్వరం' కు మంచి మలుపు
మన భవిష్యత్తు
మన ✋ లో
చేయి గుర్తుకే ఓటెయ్యండి
మార్పు కావాలి
కాంగ్రెస్ రావాలి
04 కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి
పోలింగ్ నేడే
కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి
కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గం
కాంగ్రెస్ గ్యారంటీ
మహాలక్ష్మి
రైతు భరోసా
₹15000
₹12000
₹500
గృహ జ్యోతి
200 యూనిట్లు
యువ వికాసం
చేయూత
₹4000


ఏనుగు గుర్తుకే
మన ఓటు
నేడే పోలింగ్ :
30-11-2023
బహుజన సమాజ్ పార్టీ మేనిఫెస్టో :-
400/- లకే గ్యాస్ సిలిండర్
4,000/- పింఛను
అర్హులైన వారికి ఉచిత బస్‌పాస్
పెళ్లి కానుకలు - 2 లక్షల రూపాయలు
ఉచిత విద్య, వైద్యం
ఎమ్మెల్యే గా వచ్చే జీతం పూర్తిగా పేదల సంక్షేమానికి వినియోగం
15000/- రైతుబంధు
మహిళలకు 3000/- ప్రతినెల ఆర్థిక సహాయం
ప్రతి పేదవారికి 15 లక్షలు ఆరోగ్య బీమా
పంచభూతల సాక్షిగా 5 హామీలు
మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబాలకు 60 గజాల స్థలం ఇస్తానని మీడియా ముఖంగా హామీ ఇస్తున్నా
ప్రైవేట్ కంపెనీలో నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇస్తున్నా
ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం స్థానికులకే ఇప్పించే బాధ్యత నాది.
మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపాలిటీలలో ఇంటి టాక్స్ తగ్గించుటకు కృషి
ఎన్టీఆర్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించుటకు కృషి చేస్తాను.
भारतीय गैर न्यायिक
Rs. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ TELANGANA
క్ర.నెం. | అభ్యర్థి పేరు | ఫోటో | గుర్తు
2 | కొత్త మనోహర్ రెడ్డి
కొత్త మనోహర్ రెడ్డి
మహేశ్వరం నియోజకవర్గం
B.S.P. ఎమ్మెల్యే అభ్యర్థి